PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to BOLUMALA KASHIRAM, S/o. KONDAIAH, Aged 69 Yrs, Occ: Agriculture, R/o. H.No. 3-42, Mallaram V/o. Vemulawada M/o. Rajanna Sircilla Dist. , (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Part of plot No. 2, - in Sy.No. 1788, Area: 250. Sq.yds, situated at Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist.

Bounded by:
North: 18' Road
South: Plot of Ancha Ramreddy
East: Part of Ploat No.2 of Vendee
West: Plot of Marripelly Rajesham

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Ande Kistaiah, S/o. Pochaiah, Aged 45 Yrs, Occ: Business, R/o. H.No. 9-32, Ambedkarnagar, Gollapalli V/o. Yellareddypet, M/o. Rajanna Sircilla Dist. , (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Dry land Open Place Area: Ac 0-02, Gs i.e.242 Sq.Yds, in Sy.No. 330/B/A, situated at Near Durgamma Temple of Gollapelli V/o. Yellareddypet M/o. Rajanna Sircilla Dist.

Bounded by:
North: Open Place of Chettipelli Balaiah
South: Open Place of Sanugula Sathavva
East: 12' wide Road,
West: Open Place of Ande Jatka Devaiah

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా సిరిగిరి శ్యాంకుమార్ S/o. శంకర్ R/o. హరినగర్, రాంనగర్, హైదరాబాద్ గారు మార్టిగేజ్ లోను నిమిత్తము రాజన్న సిరిసిల్ల జిల్లా & టౌన్‌లోని సంజీవయ్య నగర్‌లో సర్వేనెం. 1508 నందు విస్తీర్ణం: 600 చ॥గ॥లను ADITYA BIRLA FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించినారు. లోగడ సిరిగిరి శ్యాంకుమార్ గారు 300 చ.గ.లను సిరిగిరి రమేష్ S/o. జగన్ R/o. సంజీవయ్యనగర్, సిరిసిల్ల గారి నుండి రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.7653/2024 (దీని యొక్క రిజిష్టర్డ్ సవరణ దస్తావేజు నెం. 640/2025) & 300 చ.గ.లను బిగ్గల రాజేష్ S/o. శ్రీనివాస్ R/o. అంబేద్కర్‌నగర్, సిరిసిల్ల గారి నుండి రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.7654/2024 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంట్లు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెంబర్లు 3410/2015 & 3411/2015 గలవి పోయినవని సిరిగిరి శ్యాంకుమార్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ ప్రొసీడుకాగలరు.

ఇట్టు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

వాస్తు చూడబడును

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర॥ M. రాజేష్, సెల్ : 9502438614

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

ఇల్లంతకుంట : మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్ : జీపీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట: మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నేతలు

మహాత్మా..కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు

- ఆ పార్టీవి మోసపూరిత హామీలు
- 420వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు
- జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి

''ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420హామీలు అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించు మహాత్మా..'' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. మోసపూరిత వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించి..420రోజులైన ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల్లో అమలులో ప్రభుత్వం విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని.. రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గంభీరావుపేట, జనవరి 30: మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి గురువారం మండల బీఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికళల్లో ఇచ్చిన మాట మేరకు 420 హామీలను అమలు చేసి తీరాలని వారు గాంధీ వర్ధంతి పురస్కరించుకుని వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గౌరి నేని నారాయణరావు, మండల నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, లింగన్నగారి దయాకర్‌రావు, గంధ్యాడపు రాజు, హన్మంతరెడ్డి, వెంకటియాదవ్, గడ్డి హరీశ్, చెవుల మల్లేశం, శేఖర్‌గౌడ్, లింగంయాదవ్, షఫీ, ఆనందం, మీను, పిట్ల బాబు, వేణు, అంబర్‌సింగ్, రాజిరెడ్డి తదితరులున్నారు.

కోనరావుపేట, జనవరి 30: మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు గడిచిన తర్వాత కూడా హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ నేతలు గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నేతలు గోగు ప్రతాపరెడ్డి, గోపు పరశురాములు, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

వేములవాడ, జనవరి 30(బోయినపల్లి): బోయినపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు నీలోజిపల్లిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఇక్కడ మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ సర్పంచులు అరపల్లి రాజు, చిందం రమేశ్, గీత మల్లారెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కమల్ గౌడ్, అనుముల రాంరెడ్డి, గూడ బాలకిషన్, కొనుకటి కమలాకర్, కొనుకటి అంజన్ కుమార్, కట్ట లింగయ్య, గురజాల కోటి, గోగిరి తిరుపతి రెడ్డి, బుర్ర పూర్ణచందు, ముదాం కమలాకర్, రాయమల్లు తదితరులున్నారు.

వీర్నపల్లి, జనవరి 30: గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గర్జనపల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించి 420 రోజులైనా అమలు చేయలేకపోయారన్నారు. ఇక్కడ చంద్రం, మల్లేశ్, చిరంజీవి, రాజు, ఆనందం, నగేశ్, రాజు, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట : గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి : గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మోసమే కాంగ్రెస్ అజెండా

సిరిసిల్ల టౌన్, జనవరి 30: ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ విమర్శించారు. బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గాంధీజీకి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాము అధికారంలోకి వస్తే 420 హామీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి 420 రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీల ఊసెత్తడం లేదన్నారు. రైతు బంధు రూ.15వేలకు పెంచుతామని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కారణంగా అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఉద్యోగులు, విద్యార్థులు సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెట్టల సాయిదీపక్, ఎస్‌కె బాబా, రాచమల్లు మోహన్, అశ్వక్, భరత్, నిఖిల్, రాము, చిరంజీవి, తదితరులున్నారు.

ఒక్క హామీని నెరవేర్చలేదు..

సిరిసిల్ల రూరల్, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచినా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ యంపిపి పడిగెల మానవ కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతు రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. బోనస్ మాటలు బోగస్ అయ్యాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అంకారపు రవీందర్, ఏసీరెడ్డి రాంరెడ్డి, గనప శివజ్యోతి, గనప మదన్, సత్యనారాయణ రెడ్డి, బండి జగన్, అవదూత మహేందర్, ముత్యంరెడ్డి, భానుమూర్తి, అనిల్, కరుణాకర్, కందుకూరి రామాగౌడ్, అమర్‌రావు, గుండు ప్రేమ్ కుమార్ నవీన్‌రెడ్డి, కొమురయ్య, జీవన్ తదితరులున్నారు.

మాట తప్పడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య

ఇల్లంతకుంట, జనవరి 30 : ప్రజలను మోసం చేయడం, మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యని, అందుకే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి కాలం గడుపుతున్నదని మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలుగాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించామన్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కట్ట వెంకట్‌రెడ్డి, గొడిసెల జితేందర్ గౌడ్, సిద్ధం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, నాయకులు సావనపెల్లి అనిల్, పట్నం శ్రీనివాస్, మీసరగండ్ల అనిల్, రాగటి రమేశ్, కూనబోయిన రఘు, చందన్, సుధాకర్‌రెడ్డి, బొప్ప శ్రీనివాస్ కొమురయ్య, మహేశ్, సతీశ్, రాజు, సలీం, రాములు, తదితరులున్నారు.

కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం

ఎల్లారెడ్డిపేట, జనవరి 30: కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి మోసం చేస్తున్న తీరును ఎండగడతామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వస్తుందని ఊహించే ఎగ్గొట్టేందుకు ఆడిన నాటకమే అర్జీలు, పైలట్ గ్రామాల ఎంపిక అని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారని జోస్యం చెప్పారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, నాయకులు కదిరె భాస్కర్, ఎడ్ల సందీప్, అప్సర్ ఉన్నీసా, పందిల్ల నాగరాణి, పరశురాములు, దేవరాజు, తదితరులున్నారు.

కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి

ముస్తాబాద్, జనవరి 30 : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ మాజీ సర్పంచులు గాండ్ల సుమతి, నల్ల నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్నా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయలేదన్నారు. ఇక్కడ మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్, మాజీ పట్టణాధ్యక్షుడు గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మహిళా నాయకురాలు దబ్బెడా రేణుక, నాయకులు తాళ్ల రాజు, బాలయ్య, సత్యంగౌడ్, కోడె శ్రీనివాస్, కంచం నర్సింలు, పుల్లూరి శ్రీనివాస్, గుణశేఖర్, వంగూరి దిలీప్, వెంకటి నాయకులున్నారు.

420 హామీలను అమలు చేయాలి

వేములవాడ, జనవరి 30: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు నాలుగు వందల ఇరవై హామీలను కూడా వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు. వేములవాడ పట్టణంలోని గాంధీనగర్‌లో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ప్రజాపాలన పేరుకే పరితమైందని, ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టి ఆబద్ధాలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైనా 4 పథకాలు కూడా అమలు కాలేదన్నారు. దరఖాస్తుల పేరిట ప్రజలను ఆశల పల్లకీలో ఉంచి ఎన్నికల్లో లబ్ధిపొందాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, గోలి మహేశ్, జోగిని శంకర్, నాయకులు బత్తుల దేవరాజు, కొండ కనుకయ్య, మిర్యాల సంతోష్, గజ్జెల రమేశ్, సంతోష్ యాదవ్, తదితరులున్నారు.

రైతులను వంచించిన కాంగ్రెస్

చందుర్తి, జనవరి 30: అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలిచ్చి తెలంగాణ ప్రజలను, రైతులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించాలని కోరుతూ బీఆర్ఎస్ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని గాంధీ మహాత్ముడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మ్యాకల ఎల్లయ్య మాట్లాడుతూ, అలవికాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను గుర్తెరిగి డైవర్షన్ పాలిటిక్స్‌కు స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేదంటే ప్రజాక్షేత్రంలో రేవంత్ సర్కారుకు భంగపాటు తప్పదని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు,కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సెస్ డైరెక్టర్ సంటి బాబురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బైరగోని రమేశ్, రమేశ్ రావు, ఎండీ ఇస్మాయిల్, కమలాకర్, ప్రసాద్, తదితరులున్నారు.

వేములవాడ : గాంధీ నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ, (బోయినపల్లి): మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

వీర్నపల్లి : గర్జనపల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సౌత్ ఇండియన్ షార్ట్ స్టోరీ మీట్‌కు 'పెద్దింటి'

రాజన్న సిరిసిల్ల, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : ప్రముఖ కథా రచయిత పెద్దింటి అశోక్‌కుమార్ సౌత్ ఇండియన్ షార్ట్ స్టోరీ మీట్‌కు ఎంపికయ్యారు. చెన్నైకి చెందిన సాహిత్య అకాడమీ ఎస్సార్ ఇన్‌స్టిట్యూట్, సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా ఏటా దక్షిణ భారత కథా రచయితల సమ్మేళనం నిర్వహిస్తుండగా, దీనికి కేరళ, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన కథా రచయితలు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 3న నిర్వహించే సమ్మేళనానికి సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పెద్దింటి ఎంపిక చేసి ఆహ్వానించారు. ఈ వేదికగా ఆయన 'తెలంగాణ మట్టి జీవితాలు' కథలను వినిపించనున్నారు. సిరిసిల్ల అర్బన్ మండలం రాజీవ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన, ఎన్నో కథలు రాశారు. అవి ఇప్పటికే అనేక భాషలో అనువాదం కాగా, ఎన్నో అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం సినిమా కథలు కూడా రాస్తూ ప్రశంసలు పొందుతున్నారు.

మహా శివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

వేములవాడ టౌన్, జనవరి 30 : మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో వినోద్ రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు మూడు రోజులపాటు జాతర ఉంటుందని కనుక జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులేకుండా చూస్తామన్నారు. ఆలయ పార్కింగ్ స్థలాన్ని బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చదును చేస్తుండడంతో పనులను ఈవో పరిశీలించారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

కోనరావుపేట, జనవరి 30: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక ప్రజావేదిక తనిఖీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఉపాధి కూలీల ఖర్చు రూ.4కోట్ల 30లక్షలు కాగా, మెటీరియల్ ఖర్చు రూ.42లక్షల 21 వేలు, పీఆర్ శాఖ మెటీరియల్ రూ.2కోట్ల 19 లక్షలు, కూలీల ఖర్చు రూ.25137లకు అడిట్ నిర్వహించారు. ఇందులో వివిధ రకాలుగా రూ.34,191ను రికవరీ చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ డీఆర్డీవో శేషాద్రి, విజిలెన్స్ అధికారి రామరావు, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఏపీవో తదితరులున్నారు.

ఎంతపనాయె బిడ్డా..

- కుమారుడి మృతదేహంపై పడి తల్లిదండ్రుల రోదన
- రోడ్డు ప్రమాదంలో యువ కానిస్టేబుల్ మృతి
- నివాళులర్పించిన బెటాలియన్ సిబ్బంది

కల్యాణ్ మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

కల్యాణ్(ఫైల్)

వీర్నపల్లి, జనవరి 30: రోడ్డు ప్రమాదంలో యువ కానిస్టేబుల్ మృతి చెందగా 'హమ్ కు బంచ బేటా'(మేమెట్లా బతకాలి బిడ్డ) అంటూ మృతుడి తల్లిదండ్రులు రోదించిన తీరు అక్కడున్న వారిని కలిచివేసింది. యాక్సిడెంట్ సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకోగా, గర్జనపల్లిలో విషాదం అలుముకుంది. గ్రామానికి చెందిన అజ్మీరా భారతి, పాండరీల కుమారుడు కల్యాణ్(29) డిచ్‌పల్లి 7వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించగా భార్య, కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఐపీఎస్ అధికారి భూక్యా రాంరెడ్డినాయక్ మృతదేహానికి నివాళులర్పించారు. కల్యాణ్‌కు భార్య సుష్మ, కుమార్తె అభియుక్త, కుమారుడు అభిషేక్ ఉన్నారు. కాగా, 7వ బెటాలియన్ కానిస్టేబుల్ కల్యాణ్ మృతదేహంపై కమాండెంట్‌లు సత్యనారాయణ, శరత్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అంత్యక్రియలకు తక్షణసాయం కింద రూ.30వేలు మృతుడి తల్లిదండ్రులకు అందించారు. పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆంత్యక్రియల్లో ఆర్ఐ నరేశ్, ఆర్ఎస్ఐలు తిరుపతి, వేణు, 2018 బ్యాచ్ బెటాలియన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జామా మసీదుకు నూతన కమిటీ నియామకం

వేములవాడ, జనవరి 30: వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో గల జామా మసీదు నిర్వహణ కోసం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు 15 మందితో కూడిన నూతన కమిటీని నియమించి ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ముస్లిం నాయకులు నియామక పత్రం అందుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ నవాబ్ ఖాన్, ఉపాధ్యక్షుడిగా మోసిన్, కార్యదర్శిగా నదీమ్, సంయుక్త కార్యదర్శిగా యూసుఫ్, కోశాధికారిగా షబ్బీర్, ముఖ్య సలహాదారులుగా రఫీ కుత్బుద్దీన్, అబ్దుల్ రజాక్, సభ్యులుగా నసీర్, జావీద్, బాబా, అఖిల్, ఖమర్ నియామకమయ్యారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

వేములవాడ రూరల్, జనవరి 30 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ కల్లుకంపోడ్ వద్ద ఒకరు అనుమానాస్పదస్థితిలో మృతి చెందారని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ పేర్కొన్నారు. సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం, సిద్దిపేటకు చెందిన రఘు (32) తిప్పాపూర్ కల్లుకంపోడ్‌లో కల్లుతాగిన అనంతరం అనుమానాస్పదరీతిలో మృతిచెందగా, స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్న